'జియోమ్యాపింగ్'తో దేవుని ఆస్తులకు రక్షణ !

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

హిందువుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దేశవ్యాప్తంగా ఉన్న వేలకోట్లరూపాయలు విలువైన ఆస్తుల రక్షణ దిశగా టిటిడి యాజమాన్యం గట్టి చర్యలు చేపట్టింది. ఇందుకు అవసరమైన కార్యాచరణను అన్ని విధాలా అమలుచేసింది.దేశంలోని అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కానుకగా, దేవునిపై భక్తివిశ్వాసాలతో స్థిరాస్థులు, భూములు ఇనాంగా రాసిచ్చారు. ఈ ఆస్తులను ఎవరూ కూడా విక్రయించడానికి వీలులేకుండా పాలకమండలి తీర్మానం చేసి, ప్రత్యేక జిఓను కూడా జారీచేసింది. అయినా దేశవ్యాప్తంగా ఉన్న వెం కన్న ఆస్తులను పూర్తిస్థాయిలో గుర్తించి ఎక్కడా అన్యాక్రాంతం కాకుం డా చూడాలని, అప్పటికే పలువురు చేతిలో ఉన్న వాటిని వెనక్కు తీసుకుని పరిరక్షించాలని నిర్ణయించారు. దీంతో చిత్తూరుజిల్లాలో తిరుపతి,రూరల్ పరిసరాల్లో, చంద్రగిరి, తొండమనాడు, నాగలాపురం ప్రాంతాలతోబాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళ నాడు, కర్నాటక, ఒరిస్సా, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో శ్రీవారికి ఆస్తులు ఉన్నాయి. ఆస్తులన్నీటినీ గుర్తించి అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీ పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా వెంకన్న భక్తులు స్వామివారికి కానుకలుగా సమర్పించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టేదిశగా విశ్రాంత న్యాయమూర్తి జస్టీస్ కె. శ్రీధర్‌రావు నేతృత్వంలో టిటిడి ల్యాండ్ కమిటీ ఛైర్మన్,అధికారులు అధ్యయనం చేశారు. దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి శ్రీవేంకటేశ్వరస్వామిపేరున 975 ఆస్తులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ఆస్తులన్నీటినీ పరిరక్షించుకునే దిశగా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే 29 ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన దాదాపు 23కోట్ల రూపాయలు విలువైన 20.45 ఎకరాల వెంకన్న భూములను టిటిడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

పిహెచ్‌సిలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు

ఆకస్మిక తనిఖీ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన దృశ్యం

తిరుపతి(విద్య), అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్మెంట్ డిపార్ట్మెంట్ డీజీ శంఖ బ్రత భాగ్చి ఐపిఎస్ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఈశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి భైరగిపట్టెడ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, తిరుపతి, తొట్టంబేడు, నింద్ర, గంగాధర నెల్లూరులోని ప్రైమరీ హెల్త్ సెంటర్ల నందు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ ఇవ్వబడిన సూచనల ప్రకారం రోగు లకు చికిత్స జరుగుచున్నావా లేదా తగిన వసతులున్నాయా వైద్యులు, నర్సులు అందుబాటులో ఉంటు న్నారా, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహణ, మందులు తగినంతగా ఉన్నాయా అనే విషయాలపై తని ఖీలు నిర్వహించారు. అలాగే ఆర్‌బికె కేంద్రాల మీద సంక్షేమ వసతి గృహాల మీద, ఆరోగ్య కేంద్రాల మీద, ప్రభుత్వ పథకాల అమలు మీద నిరంతరం పరిశీలన కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు.

చినుకు కోసం అన్నదాత ఎదురుచూపు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. ప్రతి ఏటా అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు సుమారు 1,000 మి.మీల వర్షపాతం నమోదు కావటం ఆనవాయితి. అయితే ఇటీవల రుతుపవనాల వర్షాలు కరువయ్యాయి.కేవలం బంగాళాఖాతంలో అల్పపీడనంతో వర్షాలు కురవటం చెరువులు కుంటలు నిండుతున్నాయి. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది. ఈ ఏడాది కూడా అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం కన్నా తక్కువనే నమోదైంది. అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం 229.3 మీ.మిలు కాగా అక్టోబర్ లో 18 రోజులు దాటింది కానీ వంద మిమిల వర్షం కూడా కురువ లేదు. ఇక స్వర్ణముఖి నదీ తీరాన గల సుమారు 100 గ్రామాల్లో నదిలో ఒక సారి నీరు పారితే తప్ప బావుల్లో ఊటరాదు. బావులు నిండవు. బోర్లలో భూగర్భజలాలు పెరగవు.దాంతో అన్నదాతలు 'స్వర్ణముఖి పారుతుందా? లేదా? అని ఎదురు చూస్తుంటారు. గత 25సంత్సరాలుగా రుతుపవనాలతో వర్షాలు కురిసి నది పారటంలేదు. దాంతో భూగర్భ జలాలు అడుగింటిపోతున్నాయి. ఒకప్పుడు స్వర్ణముఖి నదీ తీరాన ఉన్న సన్నిధివీధి, దుర్గాంబ కొండ పరిసరాల్లో కేవలం 30అడుగుల లోతులోనే నీరు వచ్చేది. కానీ నేడు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నదీ తీరాన కూడా సుమారు 100 నుంచి 150 అడుగుల లోతు వెళితే తప్ప నీరు లభ్యత లేదు.దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది.పట్టణంలో మంచినీటి సరఫరా తెలుగుగంగపై అధారపడి ఉంది. ఇప్పటి వరకు నది పారలేదు.దాంతో బావులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. బోర్లలో నీరు సన్నగా వస్తుంది.

నార్లు పోసుకొని ఎదురుచూపులు:

శ్రీకాళహస్తి పరిసరాల్లోని రైతులు నార్లుపోసుకొని నాట్ల కోసం వరుణ దేవుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. పలువురు రైతులు దుక్కులు దున్నుకొని నార్లు పోసుకోవటానికి మేలైన, నాణ్యమైన విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. దీపావళి తరువాత వ్యవసాయ పనులు వేగం పుంజుకోనున్నాయి. ఇప్పటికే కొన్ని చోట్ల నాట్లు పూర్తి కావాల్సి ఉంది. కానీ వరుణ దేవుని కరుణ

లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. రబీసీజన్లో ఈ ప్రాంతాల్లో సుమారు 32వేల హెక్టార్లలో వరి సాగు వేస్తారు. వరుణుని కరుణ లేకున్నా సత్యవేడు నియోజకవర్గంలోని రైతులు తెలుగుగంగ జలాలతో నార్లు పోసుకొని నాట్లు పనులు ప్రారంభించారు. అక్టోబర్ మాసంలో నమోదైన అంతంత మాత్రం వర్షపాతం కూడా రెండు మూడు రోజుల్లోనే కురిసింది. దాంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.సాధారణంగా చిత్తకార్తె లో వర్షం సమృద్ధిగా కురువాలి. కానీ ఈ కార్తెలో ప్రస్తుతం ఐదు రోజులు దాటినా చినుకు కనబడలేదు.

రూ. 50 కోట్లతో కాణిపాకంలో అభివృద్ధి పనులు

నవంబర్ మొదటి వారంలో టెండర్లు ప్రక్రియ -పాలకమండలి తీర్మానం

ఆలయ పాలకమండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓలు

కాణిపాకం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం సుమారు 50 కోట్లు రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పాలకమండలి తీర్మానించినట్లు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎస్.రాణా ప్రతాప్‌లు తెలిపారు. మంగళవారం పాలకమండలి ఛైర్మన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి సంభందించి పలు అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ రాణా ప్రతాప్‌లు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. ఇందులో భాగంగా సుమారు 50 కోట్లు రూపాయల వ్యయంతో భక్తుల సౌకర్యార్థం క్యూకాంప్లెక్స్, చిల్డ్రన్స్ పార్క్, కళ్యాణ మండపంలు, కమ్మర్షియల్ బస్టాండు వంటి అభివృద్ధి పనులు చేపట్టేందుకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పరి పాలనాపరమైన మంజూరు ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. సాంకేతికపరమైన మంజూరు ఉత్తర్వులు అందిన వెంటనే నవంబర్ మొదటి వారంలో టెండర్లు ప్రక్రియ నిర్వహించి పనులు ప్రారంభించాలని పాలకమండలిలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

టెండర్లుపై కమిషనర్ నివేదిక

దేవస్థానంలో నిబంధనలకు విరుద్ధంగా ఆలయ అదాయానికి గండి పడే విధంగా నిర్వహించిన పలు టెండర్లుపై దేవాదాయ శాఖ కమీషనర్‌కు నివేదించినున్నట్లు ఛైర్మన్, ఈఓలు తెలిపారు. ఇటీవల జరిగిన టెండర్లు నిర్వహణలో అధికారుల అనాలోచితంగా తీపుకున్న నిర్ణయాల కారణంగా ఆలయ ఆదాయానికి భారీగా గండి పడడంతో పాటు పలువురు వ్యాపారస్థులు టెండర్ ప్రక్రియలో పాల్గొనే అవకాశం లేకుండా పోయిన విషయమై విలేకరులు ప్రశ్నించగా గతంలో వున్న ఆలయ అధికారులు తీసుకున్న నిర్ణయం కారణంగా ఆలయ అధాయానికి గండి పడిన విషయంపై కూడా పాలకమండలి లో చర్చకు వచ్చినట్లు తెలిపారు. ఈ టెండర్లు ప్ర క్రియపై కమీషనర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు గోపి, నరసింహులు శెట్టి, మారుతీశ్వరరావు, కాంతమ్మ, సుబ్బలక్ష్మమ్మ, సుశీల, సోమశేఖర్ గురుకుల్,ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి,హేమమాలిని, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్, అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఈక్రాప్ నమోదును కలెక్టర్ తనిఖీ

నాయుడుపేట రూరల్ అక్టోబరు 18 ప్రభాతవార్త :

నాయుడుపేట మండలంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈక్రాప్ నమోదును జిల్లా కలెక్టర్ కె వె ంకటరమణారెడ్డి మంగళవారం తనిఖీచేశారు.అనంతరం సూపర్ చెకింగ్‌లో భాగంగా నాయుడుపేట మండలంలోని అన్నమేడు,పుదూరు,తుమ్మూరు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను,సర్వేనెంబర్లును,పంటసాగును అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సూపర్ చెకింగ్‌లో భాగంగా నాయుడుపేట మండలంలో 4260 ఎకరాల్లో 1605 మంది రైతులకు ఈక్రాప్ నమోదును తనిఖీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రతిమండలంలో సంబందిత అధికారులు ఈక్రాప్ నమోదును పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈవిధంగా ఈక్రాప్‌ను తనిఖీ చేయడం వల్లన ఏమైనా అవకతవకలు జరిగివుంటే ఇప్పుడు సరిద్దిదేందుకు అవకాశం ఉందన్నారు.ఈక్రాప్ నమోదు చే యడం వల్ల రైతులకు అనేక లాభాలు కలుగుతాయని తెలియజేశారు.ఈక్రాప్ నమోదుపై అధికారులకు పలుసూచనలు,సలహాలు తెలియజేశారు. ఏడిఏ ధనుంజయరెడ్డి,నాయుడుపేట ఏడి హైమావతి, తహసిల్దార్ రాజేంద్ర,వ్యవసాయశాఖ అధికారి గణేష్,విఆర్ఓలు,విఏఏలు,రైతులు పాల్గొన్నారు.

వైఎస్సాఆర్ బీమా పంపిణీ చేసిన మంత్రి రోజా

విజయపురం, అక్టోబరు 18 ప్రభాతవార్త :

మండలంలోని బూచివానత్తంలో రెండు నెలల క్రితం పాము కాటుకు గురై మృతి చెందిన గోవర్ధన్ కుటుంబానికి పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా మంగళవారం వైఎస్ఆర్ బీమా రూ. 5 లక్షల చెక్‌ను నగరిలో అందించారు. ఆర్థిక సాయం కోసం కృషి చేసిన మంత్రికి మృతుని భార్య సునీత కృతజ్ఞత తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి రాజగోపాల్, నాయకులు కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పల్లి పోలీస్‌స్టేషన్

ఎస్ఐ, రైటర్‌పై విచారణకు ఎస్పీ ఆదేశం

లంచం డిమాండ్ చేయడమే కారణమా?

తిరుపతి క్రైమ్, అక్టోబరు 18 ప్రభాతవార్త :

ఒక టెంపో వాహనాన్ని రిలీజ్ చేయడానికి డిమాండ్ చేసిన లంచం చుట్టూ తిరిగి వచ్చి విచారణ రూపంలో ఒక ఎస్ఐ, స్టేషన్ రైటర్ మెడలకు చుట్టుకుంది. యధాలాపంగా అడిగిన లంచమే తమను ఇబ్బందుల్లోకి నెడుతుందని ఆ ఇద్దరూ ఊహించలేకపోయారు. లంచం డిమాండ్ విషయం ఎస్పీ దృష్టికి వెళ్లడంతో ఆయన వారిద్దరిపై విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం వెస్ట్ డిఎస్పీ నరసప్ప దీనిపై విచారణ నిర్వహిస్తున్నారు. ఎంఆర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఈ సంఘటన ఇపుడు పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నెల ఎనిమిదో తేదీన తిరుపతి రూరల్ పరిధిలో పాతకాల్వ సమీపంలో ఒక టెంపో వాహనం ఆటోను ఢీకొంది. ఆటో నుజ్జవడంతో ఆటో డ్రైవర్ సయ్యద్ బాషా మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన ఎం.ఆర్.పల్లి పోలీసులు రోడ్డు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత సుమారు రూ. 40,000 వేలు తీసుకుని డ్రైవర్‌ను విడిచిపెట్టారు. నిబంధనల ప్రకారం బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌తో ప్రమాదానికి కారణమైన వాహనాన్ని తనిఖీ చేయించి ఆ వాహనాన్ని రిలీజ్ చేయాలి. కాని వాహనాన్ని విడిచిపెట్టేందుకు ఎస్ఐ పేరు చెప్పి స్టేషన్ రైటర్ మరో రూ. 20,000 వేలు టెంపో వాహన యజమాని ఉమేష్‌ను డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన టెంపో యజమాని అదనంగా సొమ్ము ఇవ్వలేక నిస్సహాయ పరిస్థితిలో ఊరికి వెళ్లిపోయాడు. అయితే ఆయన ఇంటికి సమీపంలో వున్న ఒక ఐపిఎస్ అధికారికి ఈ విషయం చెప్పి మొరపెట్టుకున్నాడు. దిక్కులేని ఆ డ్రైవర్‌కు ఆయన అండగా నిలిచి అనంతపురం డిఐజికి ఫోన్ చేసి విషయం తెలిపాడు. దాంతో డిఐజి దీనిపై దర్యాప్తు చేయాలని తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డిని ఆదేశించారు. ఆ మేరకు వెస్ట్ డిఎస్పీ నరసప్పను విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు.

విధుల్లో చేరుతారా! లేదా!

- సందిగ్ధంలో డిఇఓ విజయేంద్రరావు!

చిత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన విజయేంద్రరావు ప్రస్తుతం సందిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులై నాలుగు రోజులు కావస్తున్నప్పటికీ ఆయన ఇప్పటికీ బాధ్యతలు స్వీకరించకపోవడంతో డిఇఓగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తారా! లేదా! అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ పురుషోత్తం స్థానంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎడి-1గా విధులు నిర్వహిస్తున్న విజయేంద్రరావును విద్యాశాఖ కమీషనర్ నాలుగు రోజుల క్రితం ఫుల్ అడిషన్ ఛార్జ్ డిఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డిఇఓగా విజయేంద్రరావు బాధ్యతలు స్వీకరిస్తే ప్రస్తుతం ఫుల్ అడిషన్ ఛార్జ్ డిఇఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ పురుషోత్తంను విద్యాశాఖ కమీషనర్ పాత పోస్టు కమీషనర్ కార్యాలయం మోడల్ స్కూల్ ఎఎంఓగా బాధ్యతలు స్వీకరించాల్సి వుంటుంది. జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన విజయేంద్రరావు శనివారం బాధ్యతలు స్వీకరిస్తానని చెప్పడంతో ఆ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ కార్యాలయ అధికారులు భావించారు. అయితే డిఇఓగా నియమితులైన విజయేంద్రరావు శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు వచ్చారు. ఈ సమయంలో డిఇఓ సీటులో శ్రీరామ్ పురుషోత్తం విధులు నిర్వహిస్తుండగా డిఇఓగా నియ మితులైన విజయేంద్రరావు అసిస్టెంట్ డైరెక్టర్ సీటులో కొద్దిసేపు కూర్చొని వెళ్ళిపోయారు. ఈ సమయంలో బాధ్యతలు ఎప్పుడు స్వీకరిస్తారని కొంతమంది ప్రశ్నించగా కలెక్టర్‌ను కలిసి ఆపై డిఇఓగా బాధ్యతలు స్వీకరిస్తానని ఆయన చెప్పి వెళ్ళిపోయారు. మంగళవారం సైతం డిఇఓ విజయేంద్రరావు బాధ్యతలు స్వీకరించలేదు. దీంతో సందిగ్ధత నెలకొంది.

ఉపాధిలో అంతులేని అవినీతి!

అక్రమార్కులకు వరంగా మారిన ఉపాధి
నామమాత్రంగా సామాజిక తనిఖీలు

ఓజిలి, అక్టోబరు 18 ప్రభాతవార్త:

సగటు జీవికి పని కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకంపై అవినీతి నీడ అలుముకుంది. ఈ పథకంలో పాలు పంచుకుని ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఫీల్డ్ ఆఫీసర్ లాంటి దిగువ స్థాయి అధికారుల వరకు అవినీతిలో పాలు పంచుకుంటున్నట్లు మండల ప్రజలు అంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే వెలుగులోకి చాలా వస్తున్నాయి. ఉపాధిహామీ పథకం పేరుతో ఓజిలి మండలంలోని సగటూరు పంచాయతీలో వీర్లగునపాడు, గ్రామాల్లో చేస్తున్న అవినీతి అంతా ఇంతా కాదు. లక్షల్లో రూపాయల ప్రజా ధనాన్ని అడ్డగోలుగా దోచేయడంతో పాటు పేదలకు అందాల్సిన ఉపాధి కూలీలకు ఇవ్వకుండా వారి ఖాతాలో చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. ఉద్యోగస్తులు, ఇతర దేశాల్లో ఉన్న వారు పనులకు రాకుండానే వస్తున్నారని చూపించేస్తున్నారు. దొంగ మస్టర్లు సృష్టించి లక్షల రూపాయలు దోచుకుని తింటున్నారని ప్రజలు అంటున్నారు. తక్కువ పని చేసి ఎక్కువ కొలతలు వేసి స్వాహా చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. కూలీలకు ఇవ్వాల్సిన వేతనాలు దిగమించేసిన దాఖలాలు అనేకం. చెరువు గట్లలో అవినీతి అక్రమాలు, నిధులు స్వాహా, అవకతవకలు, నాసిరకం పనులు, ఉపాధి పేరుతో దోపిడీ పనుల్లో చేతివాటం. ఇలా ఒకటేమిటి ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టిన పనులన్నీ అక్రమాలకు హామీగా మార్చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధిహామీ పథకంపై అవినీతి నీడ అలుముకుంది. ఈ పథకంలో పాలు పంచుకుని ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఫీల్డ్ ఆఫీసర్ లాంటి దిగువ స్థాయి అధికారి వరకు అవినీతిలోపాలు పంచుకుంటున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే వెలుగులోకి చాలా వస్తున్నాయి. అయితే అవినీతికి పాల్పడుతున్న చిరు ఉద్యోగులకు, ఉన్నత స్థాయి ఆఫీసర్ల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సాధారణ పౌరునికి కడుబువు నింపే పథకంగా భావించిన ఉపాధిహామీ పథకం కాస్త అవినీతి హామీ పథకంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ఉపాధిహామీ అవినీతికి తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉష్ణోగ్రతలు
18/10/2022

- తిరుపతి 31 డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 32 డిగ్రీలు
- వెంకటగిరి 32 డిగ్రీలు
- గూడూరు 33 డిగ్రీలు

బంగారం ధరలు
18/10/2022

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,694

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,124

కోడిగ్రుడ్ల ధరలు
18/10/2022

కోడిగ్రుడ్డు :రూ.6.00
1 డజను: రూ.72.00

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు

- ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంకే గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చి త్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకా పా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నా రు. మంగళవారం అడవి బూదుగూరు పంచాయతీలో గడప గడప కు మీ ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలు సుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు పథకాల్లో తప్పక లబ్ది కలిగిస్తామన్నారు. మూడేళ్ల పాలనలో సిఎం జగనన్న కుప్పం ప్రజలకు 1143కోట్లు వివిధ పథకాల రూపంలో అందించారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధనలో భాగంగా సచివాలయ వ్యవస్థ అందుబాటులో తెచ్చి ప్రజల ముంగిటకే పాలన తెచ్చార న్నారు. ప్రజలు కూడా కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేద న్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు పూర్తి చేసి సాగు, తాగునీరు తప్పక అందిస్తామన్నారు. ప్రజలు కూడా తమకు మేలు కలిగిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించాలనికోరారు. మండలకన్వీనర్ హెచ్ఎం మురగేష్, ఎంపిపి అశ్విని మురుగేష్, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, రాష్ట్ర వన్ని యకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, టెలికాం బోర్డు సభ్యుడు వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలి

చిత్తూరు రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త:

నగరంలోని డా.బి. ఆర్. అంబేద్కర్ బా లి కల గురు కులం లో మహేష్ స్వేరో ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చరర్ షాలిని ఇం టర్ విద్యార్థినులకు ఇంగ్లీష్, కెరీర్ గైడెన్స్, గర్ల్స్ ఎంపవర్మెంట్ గురించి వివ రించారు. ప్రతి ఒక్కరు ఇంగ్లీష్‌పై పట్టు సాధిం చడంతో పాటు ఇంటర్ తర్వాత డిగ్రీలో వున్న ప్రత్యేక గ్రూపులు, ఒకేషనల్ కోర్సులు ఎంచుకొని అన్ని రంగాల్లో మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చునని పేర్కొ న్నారు. అలాగే ఉద్యోగాలతో పాటు వ్యాపార రంగాల్లో కూడా ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అరుణ, ఇంగ్లీష్ లెక్చరర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

దేవరాజపురంలో తమిళబియ్యం సీజ్

కుప్పంరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని తమిళనాడు సరిహద్దుల్లో గల దేవరాజపురం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉన్న తమిళబియ్యంను రెవెన్యూ, పోలీసు అధికారులు సోమవారం రాత్రి సీజ్ చేశారు. అన్నాదొరై అనే వ్యక్తికి చెందిన ఇంట్లో సుమారు 2700 కిలోల తమిళనాడు బియ్యం బస్తాలను అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకుమార్, విఆర్వో శ్రీనివాసగౌడు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్. నగదు స్వాధీనం

కుప్పంరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధి సామగుట్టపల్లి వద్ద పేకాట ఆడుతున్న ఐదుమందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. పేకాటఆడుతున్నారనేసమాచారంఅందడంతోసిబ్బందితోసహాతాముఅక్కడకుచేరుకోగా ఐదుమంది పేకాట ఆడుతూ పట్టుబడ్డారని వారినుంచి రూ 2500ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీతిరుపతి గంగమ్మ ఆలయంలో బాలాలయం కార్యక్రమం

కుప్పం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమాంబ ఆలయంలో బుధ, గురువారాల్లో బాలాలయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ కెఎ మంజునాథ్‌కుమార్ తెలిపారు. 19న మహాగణపతిపూజ, కలశస్థాపన, మహాగణపతి, వాస్తుహోమం, 20వ కలశార్చన, అభిషేకం, స్వపన తిరుమంజనం, నవగ్రహ హోమం, దుర్గాహోమం, క్షేత్రపాలక బలి, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

బధిర పాఠశాల విద్యార్థులకు అన్నదానం

కుప్పంరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

చంద్రగిరి రాయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఎం .డి. చేగు ప్రశాంత్ గుప్తా జన్మదినం సందర్భంగా కుప్పం విక్టరీ బోర్డింగ్ స్కూల్ విద్యార్థులు మహ్మద్ బాషా, సయ్యద్ బాషా అన్నదానం నిర్వహించారు. అలాగేకుప్పం ఏరియా ఆస్పత్రిలో బాలింతలు, వృద్ధులకు పళ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ అలీ, నేతలు ఎఎం అలీ, అలీం బాషా, నాసిర్, చాను తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమస్యలపై రీజనల్ మేనేజర్‌కు వినతిపత్రం

కుప్పం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కుప్పం ఆర్టీసీ డిపో పరిధిలో నెలకొన్న సమస్యలపై మంగళవారం ఆర్టీసీ ఆర్ఎం చెంగల్‌రెడ్డికి సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తిరుపతిలో కలసి వినతిపత్రం అందించారు. కుప్పం డిపోలో గత మూడేళ్ల ముందున్న సర్వీసులు పునరుద్ధరించాలని అలాగే కండీషనులో ఉన్న బస్సులు నడపాలని కోరారు. కుప్పం నుంచి అంతరాష్ట్ర సర్వీసులతో పాటు నెల్లూరు, కర్నూలు, మంత్రాలయం, హిందూపురం సర్వీసులు పున:ప్రారంభించాలన్నారు. ప్రతి బస్సులో ఫిర్యాదు ఫోన్ నెంబరు ఏర్పాటు చేయాలని, అలాగే కుప్పం - కృష్ణగిరి, కుప్పం - కెజిఎఫ్ మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు నాన్ స్టాప్ సర్వీసులు నడపాలని కోరారు. కుప్పం డిపో లాభాల బాట పట్టేలా చూడాలని కోరారు.

రాహుల్‌గాంధీ పాదయాత్రలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు

కుప్పం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో మంగళవారం చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబు పాల్గొని సంఘీభావం పలికారు. కర్నూలు జిల్లాలో మంగళవారం రాహుల్ పాదయాత్ర ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జిల్లా నుంచి కాంగ్రెస్ నేతలు డా॥ సురేష్‌బాబు అధ్వర్యంలో కర్నూలు జిల్లాకు చేరుకుని పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా రాజకీయాలపై రాహుల్ గా ంధీ డిసిసి అధ్యక్షుడితో ఆరా తీశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం

- సర్వశిక్షాభియాన్ ఎసిపి వెంకటరమణారెడ్డి

బంగారుపాళ్యం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

మండల పరిధిలో జరుగుతున్న నాడు-నేడు పను లను మరింత వేగవంతం చేయాలని సర్వశిక్షాభి యా న్ ఎసిపి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం తంబుగానిపల్లి, మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతులు కల్పించడం కోసం నాడు-నేడు కార్యక్రమంకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, వంట గదులు, ప్రహరీగోడలు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈనిధులతో జరుగుతున్న పనులను నాణ్యతాలోపం లేకుండా చేపట్టి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలోఎంఇఓనాగేశ్వరరావు, మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లలిత, తంబు గానిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నిర్మల, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు

- బిజెపి నాయకులు డిమాండ్

పెనుమూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

మండలంలో ప్రభుత్వ, ఆలయ భూములు అన్యాక్రాంతమయ్యాయని, వీటిని పరిరక్షించాలని మండల బిజెపి అధ్యక్షుడు గుత్తా వాసుదేవనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ముత్యాలమ్మ గుడి ఆవరణలో బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ, ఆలయ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, ఈ విషయంపై గతంలో తహసిల్దారుకు విన్నవించామని అయితే ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. సత్వరం ప్రభుత్వ, దేవాలయ భూములను పరిరక్షించడానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రానున్న పట్టభద్రులు, ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికల్లోచదువుకొన్నవారు, ఉపాధ్యాయులు ఆలోచించి మండలంలో బిజెపికి మెజార్టీ తెప్పించడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జానకిరామ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమీకృత దాణా పశుగ్రాసవిత్తనాల పంపిణీ

రొంపిచెర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని 6 రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన 30 గ్రామాలలో రైతులకు సమీకృత దాణా, పశుగ్రాసవిత్తనాలను మంగళవారం ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ పశువులలో అధికపాల దిగుబడి, వెన్న శాతం పెరుగుట, మేత ఖర్చు తగ్గించుట వంటివి వీటిని వినియోగించడం వల్ల వీలవుతుందన్నారు. ఇప్పటి వరకు 46 మెట్రిక్ టన్నులు దాణా సరఫరా చేశామన్నారు. అదేవిధంగా జొన్న, మొక్కజొన్న విత్తనాలు ఆర్‌బీకేలో అందుబాటులో ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు కూలీలే చేయాలి :పీడీ

యర్రావారిపాలెం, అక్టోబరు 18 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులన్నిటినీ కూలీలే చేయాలని పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం పనులపై ఇటీవల చేపట్టిన తనిఖీలకు సంబంధించి సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా జరిగిన పనులపై పీడీ సమీక్ష చేశారు. ఈక్రమంలో భాగంగా చింత గుంట పంచాయతీలో యంత్రాలతో పనులు చేశారని ఆ పంచాయతీకి చెందిన బాలాజీ పీడీకి వివరించాడు. దీనితో గ్రామస్థులు అధికారుల ఎదుటనే అతనిపై దాడి చేసారు. దీనితో పీడీ ప్రజలను విచారించారు. కూలీలు తామే పనులు చేసుకున్నామని వివరించారు. ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధి హామీ పథకంలో దుర్వినియోగమైన నిధులు రూ.93,796లు, వెలుగు పథకంలో రూ.15,740లు, పంచాయతీ రాజ్ శాఖలో రూ.6,06,644లను రికవరీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అమర్నాద్, ఎంపీపీ శివలక్ష్మి, జడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా డంపింగ్ యార్డ్

- కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పాలక సంస్థ డంపింగ్ యార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. కమిషనర్ డాక్టర్ జె.అరుణ మంగళవారం నగర పాలక పరిధిలోని డంపింగ్ యార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె డంపింగ్ యార్డులో వర్మీ కంపోస్ట్ యూనిట్, విండ్రో కంపోస్ట్, ఈ-వేస్ట్ యూనిట్లను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ యూనిట్‌కు మెస్ ఏర్పాటు చేయాలని, వెల్ల వేయించాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అలాగే ఆమె డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యుద్దీకరణ పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ అనిల్‌కుమార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో గాండ్ల కమ్యూనిటీ భవనం నిర్మించాలి

కుప్పం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలోని గాండ్ల కులస్తులకు కుప్పంలో కమ్యూనిటీ భవనాన్ని ప్రభుత్వం నిర్మించాలని జిల్లా భాజపా నేత తులసినాథ్ పేర్కొన్నా రు. కుప్పంలో అన్ని రంగాల్లో గాండ్ల కులస్తులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని గత ఎన్నికల్లో గాండ్ల కులస్తులు అధికార పార్టీకి మద్దతు పలికినా ఎందుకో గాండ్ల కులస్తుల కమ్యూనిటీ భవనంపై ఎవరూ శ్రద్ధ చూపడం లేదన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి భవనం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

దర్జాగా ప్రభుత్వ భూమి ఆక్రమణ!

పట్టించుకోని రెవిన్యూ అధికారులు

ఓజిలి, అక్టోబరు 18 ప్రభాతవార్త:

ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు చదును చేయడం, ఆక్రమించడం పరిపాటైంది. ఎలాగైనా ఆక్రమించి సొ మ్ము చేసుకోవాలనే ఆలోచనతో అక్రమార్కులు ఎంతకై నా బరి తెగిస్తున్నారు. ఓజిలి మండలంలోని ఇనుగుంట పంచాయతీ పరిధిలోని సర్వే నెం.246,247 ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ క్రమంలోనే ఇరుగుంట పరిధిలో భూములు ఎకరా లక్షల రూపాయలు పలుకుతుంది. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా రెవిన్యూ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు అటు వైపు చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ డి.లాజరస్ వివరణ కోరగా సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

నల్లబ్యాడ్జీలు ధరించి పిఆర్ ఇంజినీర్లు నిరసన

కోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో జరిగిన ఎస్‌డీఎఫ్ ,ఉపాధి హామీ పనులపై విజిలెన్స్ విచారణ పేరుతో పంచాయతీరాజ్ ఇంజినీర్లు వేధింపులకు గురి చేయడం తగదని పిఆర్ ఇంజినీర్లు నిరసన తెలిపారు. మంగళవారం మండంలోని పలు గ్రామ సచివాలయాల్లో ఇంజినీర్లు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నెల 24వ తేదీ లోగా ప్రభుత్వం సమస్యకు పరిష్కారం చూపుకపోతే 24 నుంచి సహాయనిరాకణ ఉద్యమం చేస్తామని పిఆర్ ఇంజినీర్లు తెలిపారు.

పొలంలో అక్రమంగా జామాయిల్ చెట్లు నాటారని ఫిర్యాదు

చిల్లకూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని నెల్లబల్లి, రెట్టపల్లి గ్రామ రెవిన్యూలో సర్వేనెంబర్ 234లో మల్లి కోటేశ్వరరావు అనే వ్యక్తి గత కొంతకాలం నుండి ప్రభుత్వ భూమిలో మినము పెసలు తదితర ఆరుతడి పంటలు వేసుకొని జీవనం సాగిస్తున్నాడు. అయితే ఇటీవల అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగి రాత్రికి రాత్రే కోటేశ్వరరావు పొలంలో హద్దు రాళ్లు పెరికి వేసి జామాయిల్ మొక్కలు నాటడం జరిగిందని చిల్లకూరు తహసిల్దారు స్వర్ణకి ఈ నెల 6వ తేది సమాచారం ఇచ్చారు. అయితే అప్పటి నుండి అధికారుల ద్వారా ఎలాంటి న్యాయం జరగలేదని మంగళవారం కోటేశ్వరరావు తహసిల్దారుని కలవడం కలసి తనకు న్యాయం చేయాలని కోరారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

ఓజిలి, అక్టోబరు 18 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా ఓజిలి మండలంలోని అతివరం గ్రామంలోని దళితవాడలోని సోమవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. పోలీసుల వివరాల మేరకు... కాపులూరు మురళి(32) అనే వ్యక్తిపై దాడి చేయడానికి అదే గ్రామానికి చెందిన నాగార్జున అతని స్నేహితులు కలసి రాళ్లు, ఇనుప రాడ్లతో దాడి చేశారని తెలిపారు. మురళి తలకి, వంటిపై రక్త గాయాలు కావడంతో నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ మెరుగైన చికిత్స కోసం గూడూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని పోలీసులు తెలిపారు. కాపులూరు మురళి, నాగార్జున ఫిర్యాదుల మేరకు ఓజిలి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గున్నం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో పరిశుభ్రతకు శ్రీకారం

ఓజిలి, అక్టోబరు 18 ప్రభాతవార్త:

గున్నం సేవా ట్రస్టు కార్యక్రమంలో భాగంగా ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు గ్రామంలో మంగళవారం రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి వీధులను శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. గున్నం సేవా ట్రస్టు ఆపదలో ఉన్న వారికి అన్ని విధాలుగా ఆదుకుంటుందని అక్కడ గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గున్నం సేవా ట్రస్టు తలుపు తడితే చాలు సాయం అందిస్తుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గున్నం సేవా ట్రస్టుకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

15వ సంఘం నిధులపై సమావేశం

వాకాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గోపినాథ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి పంచా యితీ కార్యదర్శిలతో సమావేశంలో 15వ సంఘం నిధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గోపీ నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయా పంచాయితీలు వారీగా సంఘం నిధులు విడుదల అయ్యాయని, ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ బకాయిలు ఉన్న పంచాయితీలకు 30 శాతం 15వ సంఘ నిధుల్లో కట్టాలని తెలిపారు. పంచాయితీ శాఖ అధికారి ఆదేశాల మేరకు పంచాయితీ గ్రామాలలో తడి చెత్త పొడి చెత్త కేంద్రాల్లో పని చేస్తున్న వారికి ఈ నిధుల్లోనే జీతాలు ఇవ్వాలని తెలిపారు. మనలోని ఆయా పంచాయితీలు వారిగా లబ్ధిదారులు పక్కా గృహాలు నిర్మాణం జరిగేలా పంచాయితీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఈఓపిఆర్డిఉమామహేశ్వరావు, పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేడిమాలలో గడప గడపకు మన ప్రభుత్వం

చిల్లకూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని చేడిమాల గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో గూడూరు నియోజవకర్గ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరంగ్రామంలోపలుసమస్యలనుఎమ్మెల్యేదృష్టికితీసుకొని రావడంతో సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కార మార్గం చూపుతామని వారు అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఇది జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఏఎంసి చైర్మన్ ఓదూరు యమునమ్మ, ఎంపిడిఓ డి విష్ణు చిరంజీవి, తహసిల్దారు జి స్వర్ణ, ఎంపిటి ఎల్లసిరి జానకిరాం, మండల కన్వీనర్ అన్నం రెడ్డి పరంధామరెడ్డి సర ్పంచ్ పోలూరు పద్మ, సిఐదశరథరామారావు, తిప్పగుంటపాలెంపిఎసిఎస్‌చైర ్మన్‌రాజనేనిపిచ్చయ్యనాయుడు, వెంకటేశ్వర్లునా యుడు, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలింటర్లు పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్ మెకానికల్ అధ్యాపకునికి ఎస్ఏఈ పురస్కారం

కోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగ ఆచార్యులు ,సొసైటి ఆఫ్ టోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఏఈ) సదరన్‌సెక్షన్ అమరాతి విభాగం కార్యదర్శిగా వ్యవహరిస్తున్నడాక్టర్‌వై.అశోక్‌కుమార్‌రెడ్డి ప్రతిష్టాత్మకమైన లీడర్‌షిప్ పురస్కారాన్ని అందుకొన్నారు. ఆమేరకు ఆయనను మంగళవారం కళాశాలలోని డైరెక్టర్, డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్, డా.సి.విక్రమ్ కుమార్‌లు అభినందించారు. చెన్నైలో ఈ అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. ఎస్ఏఈ ఇండియా దక్షిణ భారతదేశంలోని విభాగం పనితీరులో నాయకత్వ పాత్రపోషించినందుకు అశోక్ కుమార్‌రెడ్డి ఈ పురస్కారం అందకున్నారు. ప్రొషెషనల్ మెంబర్ విభాగంలో విద్యార్థి విభాగంలో కె.భానుచందు ఉత్తమ వాలింటర్‌గా పురస్కారం అందుకున్నారు. అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌బీకేర్ ఐఎస్‌టి మెకానికల్ విభాగంలో దాదాపు ఆరేళ్లుగా కళాశాలలో క్లబ్ స్థాపించి జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పలు వాహనాలు రూపొందించి బహుమతులను అందుకోవడం జరిగిందన్నారు. అనంతరం డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూఅశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో జాతీయ స్థాయి పురస్కారాలను విద్యార్థులు సొంతంచేసుకొన్నారనిపేర్కొన్నారు. అశోక్‌కుమార్ రెడ్డిని సహచార అధ్యాపకులు. ప్రొఫెసర్లు, అభినందించారు.

కాణిపాకం ఆలయ సిబ్బందికి బ్రహ్మోత్సవ బహుమానం

కాణిపాకం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరిగిన 2022 వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా సేవలందించిన దేవస్థానం ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు చేతుల మీదుగా బ్రహ్మోత్సవ బహుమానంలను పంపిణీ చేశారు. ఉద్యోగులు, సిబ్బందికి బియ్యం, వస్త్రాలు, నగదును ఎమ్మెల్యే ఎంఎస్.బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎస్.రాణా ప్రతాప్, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతి సాగర్‌రెడ్డి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఉభయదారులు పాల్గొన్నారు.

ఎన్జీఓ సంఘంలో పరిమిత సంఖ్యలోనే ఉద్యోగులు

- జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శివయ్య

చిత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అంటే ఎన్జీఓ సంఘంలో ప్రభుత్వ ఉద్యోగులు పరిమితంగా వుంటారని జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివయ్య ధ్వజమెత్తారు. ఎన్జీఓ సంఘంపై ఎపి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ చేసిన విమర్శలు వాస్తవమేనని ఆయన సమర్థించారు. జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు శివయ్య, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్‌రెడ్డిలు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్జీఓ సంఘం ఉద్యోగుల బదిలీల్లో కేవలం సంఘ నాయకులకు మాత్రమే 9 సంవత్సరాలు మినహాయింపు ఇచ్చిందని, ఇదే పరిస్థితిలో సాధారణ ఉద్యోగులు, సంఘ సభ్యుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. సంఘ నాయకులకు కేవలం 6 సంవత్సరాల వ్యవధి వుంటే చాలని తమ సంఘం భావించిందని, దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల నుండి హర్షాతిరేకం వ్యక్తం అవుతుందన్నారు.

వచ్చే ఎన్నికల్లో సిఎంగా జగన్‌ను గెలిపించుకుందాం - ఎమ్మెల్యే

కేవీబీ పురం, అక్టోబరు 18 ప్రభాతవార్త:

గ్రామాల్లో పేదలందరికి, ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ పురోభివృద్ధి జరగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మనం మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో గుంటిపేడు పంచాయతీలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అక్కరపాకం పావని, మురళి ఏర్పాటు చేసిన గడప గడప కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. ప్రతి కుటుంబంలో వారు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. గ్రామాల్లో పక్కా గృహాలను నిర్మించుకున్న వారి ఇళ్ళను ప్రారంభించి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అనంతరం హంగేరి చెరువు, గుంటిపేడు గ్రామ పంచాయతీల్లో ఆయన గడప గడపక మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఇంటికివెళ్లిప్రజలసమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ఆకరపు పావని మురళి, మండల ఎంపీపీ రాయదురగ్గం మునిలక్ష్మినందకుమార్, రాష్ట్ర హిస్టరీ అకాడమి డైరెక్టర్ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, మహిళా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గౌనిపురం రామువర్మ, జడ్పీటీసీ మూర్తి, మునెమ్మ, సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు దేరాల శ్రీనివాసులు, సరస్వతి, ఎంపీటీసీ, విద్యా లత, సత్యవేడు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బుర్ర మాధవిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గాలి రమా ప్రభ మండల బీసీ సంఘం అధ్యక్షులు మోడల్ స్కూల్ చైర్మన్ అగ్రహారం హరిబాబురెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, మండల వైసీపీ పార్టీ కార్యదర్శి పర్వతాల బాలసుబ్రహ్మణ్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుఅరుణ్‌కుమార్, మైనారిటీసెల్‌అధ్యక్షులుజాకీర్‌హుస్సేన్, రాయిపాడు పంచాయతీ ఇన్‌చార్జి హరిబాబు, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటరత్నం, తహసీల్దార్ ద్వారకనాథరెడ్డి, ఎంపీడీవో ఆనందరావు, మండలవిద్యాశాఖఅధికారిటి. లక్ష్మిపతి, ఏపీవో కుమారస్వామి, ఏపీఎం ఐసీడీఎస్‌హైమావతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

టపాకాయల దుకాణాల ఏర్పాటులో ముందు జాగ్రత్త అవసరం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో టపాకాయల దుకాణాల ఏర్పాటులో వ్యాపారులు ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారు లతో సహకరిం చాలనిఅధికారులుపిలుపు నిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి.బా లాజి నాయక్ సారధ్యంలోఅధికారులు, వ్యాపారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దీపావళి సందర్భంగా టపాకాయల దుకాణాలు ఏర్పాటుకు సంబంధించి సమావేశంలో కమిషనర్‌తో పాటు డివైయస్‌పి విశ్వనాధం, తహశీల్దార్ జరీనా, అగ్నిమాపక అధికారి భీమాల లింగయ్య, వన్‌టౌన్ ఎస్ఐ తిమ్మయ్య, ట్రాన్స్‌కో ఎఇ చెంచుకృష్ణ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రతిషాపు నందు 500 కిలోల మించి సరకులు ఉంచరాదన్నారు. అలాగే కిరోసిన్, గ్యాస్ లైటర్లు దుకాణాల్లో ఉంచరాదని తెలిపారు. 12అంశాలతో వ్యాపారులకు సూచనలు చేసారు.

వానరాల దాడిలో విద్యార్థినికి గాయాలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని కాసాగార్డెన్ సమీపంలో ఉన్న గురుకుల పాఠశాలలో చదువుతున్న ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామానికి చెందిన కె.మోహిత ఐదో తరగతి చదువుతోంది. మంగళవారం మద్యాహ్న భోజనానంతరం ప్లేటు తీసుకుని తన గదికి వెళ్తుండగా కోతులు ఒక్కసారిగా విద్యార్థినిపై దాడిచేశాయి. ఈదాడిలో మోహిత తీవ్రగాయాలకు గురయ్యింది. అయితే ఇంత జరిగినా పాఠశాల సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం. విద్యార్థిని తల్లిదండ్రులకు విషయం తెలియగానే వారు వచ్చి ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్ళారు. ఇప్పటికే గురుకుల పాఠశాలపై సర్వత్రా విమర్శలు ఉన్నాయి. ఇక్కడికి గతంలో స్వయంగా సీనియర్ సివిల్‌జడ్జి ఆకస్మికంగా తనిఖీచేసిన సందర్భాలు ఉన్నాయి. అయినా సిబ్బంది పనితీరు మార్చుకోకపోవడం లేదు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని సిపిఐ కార్యదర్శి జనమాలగురవయ్య డిమాండ్ చేశారు.

శ్రీనివాస సేతుపై అపోహాలకు గురికాకండి

కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త

శ్రీనివాస సేతు ప్రాజెక్టు టిటిడి, స్మార్ట్ సిటి ప్రాజెక్టు వారి సంయుక్త భాగస్వామ్యంతో పనులు జరుగుతున్నాయని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్, స్మార్ట్ సిటి ఎండిఅనుపమ అంజలి, టిటిడి చీఫ్ ఇంజనీర్ నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీనివాస సేతు పనులు దాదాపు 85 శాతం పూర్తి కావడం జరిగిందని, మొదటి దశ శ్రీనివాసం నుండి నంది సర్కిల్ వరకు ఫిబ్రవరి నుంచి ప్రజలు, యాత్రికుల సౌకర్యార్థం రాకపోకలు అనుమతించబడిందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చిన అపోహల్లో జాయింట్లు ఉడిపోయి పడిపోయే ప్రమాదం జరుగుతుందని అనే అపోహలతో అవాస్తవాలు రావడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ప్రకారం ఫేషియో ప్యానల్ అనేది రెండు మీటర్ల వెడల్పు, 2 మీటర్ల ఎత్తున, 60 ఎంఎం మందంతో ఎం. 35 గ్రేట్ కాంక్రీట్‌తో తయారు చేయబడి బ్రిడ్జి అంచున ఇరువైపులా ప్రమాద నివారణకు ఏర్పాటు చేసిన ఆర్‌సిసి గోడలతో నిర్మాణం చేయబడిందన్నారు. వచ్చిన కొన్ని అపోహల ప్రకారం ఎక్కడ గాని ఎలాంటి పగుళ్లు లేవని, భవిష్యత్తులో కూడా పగుళ్ళు వచ్చే ఆస్కారం లేదన్నారు. నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్, ఆప్కాన్స్ ఇంజనీర్లు ప్రస్తుతం కూడా క్షున్నంగా ప్రాజెక్ట్‌ను పరిశీలించి ప్రమాదం లేదని తెలపడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వంచే నియమించబడిన క్వాలిటీ కంట్రోల్ వింగ్ ఏయికామ్ సంస్థ ద్వారా, స్మార్ట్ సిటీ ఇంజనీర్లుచే ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు, సంబంధిత పరీక్షలు చేస్తూ ఇండియాన్ స్టాండర్డ్ నియమ నిబంధనలు ప్రకారం అనుమతిస్తూ పనులు జరుగుతున్నాయన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జిల్లా అటవీశాఖాధికారి మరియు జిల్లా సబ్‌డివిజనల్ అటవీ శాఖాధికారి, శ్రీకాళహస్తి అటవీ ఖాఖాధికారి ఆదేశాల మేరకు పల్లం అటవీ సెక్షన్ సిబ్బంది మరియు స్ట్రైకింగ్‌పోర్సు సిబ్బంది సోమవారం రాత్రి పాపనపల్లి గ్రామం పక్కన ఎస్ఎస్ కెనాల్ వద్ద వాహనంను తనిఖీ చేయగా ఉదయం ఐదుగంటల ప్రాంతంలో ఒక ఐచర్ వాహ నంలో వెంకటగిరి ఏర్పేడులో రోడ్డువైపు వెళ్తుండగా సిబ్బంది వాహనం ఆపి తనిఖీ చేయగా అందులో తలుపులు పైన వేసుకుని ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించారు. వీటిని పరిశీలించగా అవిపాత గుడిసెలకు వాడిన ఎర్రచందనపు దుంగలు మరియు దంతులుగా గుర్తించారన్నారు. వాహనంలో ఉన్న డ్రైవర్ మరియు మరో వ్యక్తిని విచారించగా పుత్తూరులో ప్రస్తుతం నివాసమున్నానని, గతంలో విల్లిపురం జిల్లాలో ఉండేవాడినని తనను పొన్నుస్వామి షణ్ముగం అనే వ్యక్తి కొట్టుకుప్పం విల్లిపురం జిల్లాకు చెందిన వారు వాహనాన్ని అద్దెకు తీసుకుని వచ్చారని తెలిపారు. షణ్ముగంను విచారించగా పాపనపల్లి ఎర్రచందనం ఉందని వి.శ్రీనివాసులునాయుడు తెలిపారు. వీటిని పాండిచ్చేరికి తీసుకుని వెళ్తున్నామని అటవీశాఖాధికారులకు తెలిపినట్లు వివరించారు. అక్రమరవాణా నేరమని దీంతో అక్రమరవాణాకు వెళ్తున్న వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎఫ్ఎస్ఓ ఎం.శేషాదేవి, ఎ.హరిబాబు, ఎఫ్‌బిఓ జి.రమేష్‌బాబు, మరియు ప్రత్యేక సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి!

-ఎనర్జీ సెక్రటరీకి 3045 యూనియన్ విజ్ఞప్తి

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎనర్జీ సెక్రటరీ విజయానంద్‌కు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్(3045 యూనియన్) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ఎనర్జీ సెక్రటరీని ఆయన కార్యాలయంలో కలిసి జెఎండి/హెచ్‌ఆర్‌డి పృధ్వీ తేజ్, జెఎండి (విజిలెన్స్) మల్లారెడ్డిల సమక్షంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.కాశీ మధుబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్‌లు మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం పరిధిలోని ఈఎస్ఐ మరియు ఈపిఎఫ్‌కు సంబంధించి ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో రెగ్యులర్ ఉద్యోగులకు ఏ విధంగా హాస్పిటల్ సౌకర్యం ఉందో, అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఏర్పాటు చేయాలన్నారు. చనిపోయిన ఉద్యోగి కుటుంబంలోని ఇంకో వ్యక్తికి ఉద్యోగం ఇవ్వడంలో విద్యుత్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని వాపోయారు. కొత్తగా నిర్మించిన సబ్‌స్టేషన్‌లో అధిక పనిభారంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనికి స్పందించిన ఎనర్జీ సెక్రటరీ జిఎండి హెచ్‌ఆర్‌డి, ఏపి ట్రాన్స్ కో డైరెక్టర్ మరియు జిఎన్‌డి విజిలెన్స్ వారితో వెంటనే చర్చించి హెచ్‌ఆర్ కమిటీకి రెఫర్ చేసి మూడు నాలుగు వారాలలో సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని, అలాగే కాంట్రాక్ట్ కార్మికులను దశలవారీగా క్రమబద్ధీకరణ చేయడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 3045 యూనియన్ రాష్ట్ర సలహాదారు బసవేశ్వరరావు, కృష్ణా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి కేంద్రంలో విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

తొట్టంబేడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలుచేపట్టారు. ఈసందర్భంగా ఆస్పత్రికి చేరుకున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐలు ఈశ్వర్‌రెడ్డి, రవిరెడ్డిలు సిబ్బంది హాజరుపట్టిక, ఆస్పత్రిలో ఉన్న మందులు, వార్డుల పర్యవేక్షణ, రోజుకు ఎంతమంది ఓపిలు వస్తున్నారని సమగ్ర సమాచారాన్ని సేకరించారు. సిబ్బంది రోజువారి హాజరుపట్టీని పరిశీలించి ఆస్పత్రిలో ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రశ్నించారు. ఆస్పత్రిలో ఎంతమంది వైద్యులు ఉన్నారని ప్రశ్నించారు. ఇద్దరు ఉన్నారని డాక్టర్ పద్మజ అధికారులకు తెలియజేశారు. రోజుకు 80మంది వరకు ఓపి వస్తున్నారని వారికి కావాల్సిన మందులను కూడా అందిస్తున్నామన్నారు. మరో డాక్టర్ రమేష్‌ను కూడా ప్రశ్నించారు. ఇక్కడ హెల్త్‌సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న కామరాజు గురించి ఆరాతీయగా ఆయన గత పదిరోజుల నుంచి డిప్యుటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుధారాణి వద్ద పనిచేస్తున్నారని తిరుపతిలోని ఫీవర్‌వార్డుల్లో పరిశీలనలు చేస్తున్నారని వైద్యాదికారి పద్మజ అధికారులకు వివరించారు. అనంతరం ఎన్ని గదులు ఉన్నాయి, ఎంతమంది సిబ్బంది ఉన్నారో సమగ్రంగా వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో పాటు పిహెచ్‌సి కేంద్రం సిబ్బంది కూడా ఉన్నారు.

అమ్మ ఆశ్రమంలో చీరలు పంపిణీ

తొట్టంబేడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని శివనాధపురంలో ఉన్న అమ్మ ఆశ్రమంలో మంగళవారం స్వర్గీయ మాజీ మంత్రి వర్యులు బొజ్జలగోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, ఆశ్రమ వ్యవస్థాపకురాలు భూలక్ష్మి ఆధ్వర్యంలో సుమారు 40మంది వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఆశ్రమానికి తమ సహాయసహకారాలు ఎన్నడూ అందిస్తున్నామన్నారు. అనంతరం శివనాధపురం, కొత్తకండ్రిగకు చెందిన గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాల కుటుంబసభ్యులు వెంకటేశ్వర్లు మరియు సిద్దారెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి కుటుంబాలను పరామర్శించారు. చిన్నసింగమాల ఎస్సి సెల్ నాయకులు సునీల్ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమాల్లో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, పాలసరఫరా మాజీ ఛైర్మన్‌రావిళ్ళమునిరాజనాయుడు, రాంబాబునాయుడు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పోలూరుశ్రీనివాసులురెడ్డి, సుజిత్‌రెడ్డి, ప్రతాప్, బాబురెడ్డి, మోహన్‌నాయుడు, రత్నయ్య, మణి, చంద్రమ్మ, మల్లీశ్వరి, ఊహ, శ్రీలక్ష్మి, రాష్ట్ర మహిళా నాయకురాలు రేణుకమ్మ, వెంకటసుబ్బయ్య, రాజ, సాయి, ఆర్ముగం, రమేష్, వినయ్, బాలాజీ, హరి, సురేష్, మహిళానాయకురాలుగీతమ్మపాల్గొన్నారు.

డాబాల్లో మద్యం సేవిస్తే కేసులు-జైలుకే

తొట్టంబేడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాలమేరకు స్థానిక డిఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ సూచనలతో నాయుడుపేట బైపాస్‌రోడ్డు, బసవయ్యపాళెం బైపాస్‌రోడ్డులో ఉన్న డాబాలబైపాస్‌రోడ్డుపక్కనే నిర్వహిస్తున్న డాబాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా డాబాల్లో మద్యం సేవిస్తే కేసునమోదుచేసి జైలుకు పంపించాల్సి వస్తుందని టుటౌన్ సిఐ భాస్కర్‌నాయక్ హెచ్చరించారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా తమ సిబ్బందితో తనిఖీలు చేశారు. డాబాలు రాత్రి 10 నుంచి 10.30గంటల వరకు మాత్రమే అనుమతి ఉందని తర్వాత ఉంటే కేసులు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో టుటౌన్ పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత విలువలతో కూడిన విద్యనేర్పించండి..ఆర్డీవో

శ్రీకాలహస్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

విద్యార్థులకు నేటి సమాజంలో పరిస్థితులను బట్టి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని ఆర్డీవో కెఎస్.రామారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రి మార్గంలో ఉన్న ఎస్వీఏ బాలుర జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కళాశాలలో జరుగు తున్న నాడునేడు పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు. అనంతరం జూనియర్ కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చేదిశగా ప్రణాళికలు రూపొందించుకుని విద్యనేర్చుకోవాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు. అధ్యాపకులు ఎంతమంది ఉన్నారో తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆర్డీవోతో పాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీ

నిండ్ర, అక్టోబరు 18 ప్రభాతవార్త :

నిండ్ర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విజిలెన్స్ ఎన్‌పోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేసారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు చేసే సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిటిజన్ చార్ట్‌లనుపెట్టాలని, వాటితోపాటుపిహెచ్‌సికివచ్చేరోగులకుమంచినీటిసౌకర్యంకల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాక్‌లో వున్న మందులను డిస్‌ప్లే చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్, సత్యరాజ్, వైద్యాధికారి కళ్యాణి, సుమలత, హెల్త్ ఎడ్యుకేటర్ గోపి, సిహెచ్ఓ శ్రీదేవి, డిపియంఓ మునిసుబ్బారెడ్డి, హెచ్‌యస్ సురేష్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో చేపల పెంపకానికి నేడు వేలం

పుత్తూరురూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త:

పుత్తూరు మండలంలోని ఎగువ కనకంపాళెం పంచాయతీకి చెందిన గురవరాజు చెరువు, తుమ్మల చెరువుల్లో చేపల పెంపకానికి నేడు బుధవారం వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి పాల్ నిరంజన్ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.6 వేలు ధరావత్తు ముందుగా చెల్లించాలని పేర్కొన్నారు. ధరావత్తు చెల్లించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనాలని కోరారు.

జీవన నైపుణ్యాలు, సానుకూల ప్రవర్తనకు సోపానాలు

తిరుపతి(విద్య), అక్టోబర్ 18, ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు గత రెండు రోజులుగా జీవన నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆచార వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ శారద మాట్లాడుతూ మహిళా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థిని విలువలతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు వ్యక్తిగత స్పృహతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి, ఆరోగ్యకరమైన సంబంధ బాంధవ్యాలు ఏర్పాటు చేసుకుని, వారుఎంచుకున్నరంగంలోవిజయంసాధించి, ప్రొడక్టివ్ హ్యూమన్ బీయింగ్‌గా ఎదిగేలా తయారు చేయడమేఈకార్యక్రమం యొక్క ఉద్దేశ్యం అన్నారు. ఈ శిక్షణా ప్రొఫెసర్ హరిపద్మ రాణి, ప్రొఫెసర్ నీలిమడాక్టర్‌రజిని, నీరజ, ఇందిరాప్రియదర్శిని, శిరీష, రజిని, భార్గవి, రిసోర్స్ పర్సన్లుగావ్యవహరిం చారు.

మీ పార్టీ నేతల నుంచి బ్యాంకు బకాయిలు వసూలు చేయండి

టిడిపి నేత, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులుగోరు మురళి

తిరుపతి(క్రీడ), అక్టోబర్ 18, ప్రభాతవార్త

తిరుపతి టౌన్ బ్యాంకులో ప్రస్తుతం అధికార పార్టీ బ్యాంకు పాలక వర్గ అనుచరులే పెద్ద మొత్తంలో బ్యాంకు రుణాలు తీసుకుని నేటికి కట్టలేదని టిడిపి నేత, టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులుగోరు మురళి తెలిపారు. సామాన్య ఖాతాదారులు రుణాలు తీసుకుని బ్యాంకుకు చెల్లించకపోవడంతో తాజా బ్యాంకు పాలన మండలి రుణాలు వసూళ్లపై ప్రకటనలు చేయడం హాస్యాస్పదం అన్నారు. టౌన్ బ్యాంకుకు భారీ మొత్తంలో రుణాలు బకాయి ఉన్న వైసిపి నేతలు, కార్పొరేటర్లు జాబితాను మంగళవారం బైరాగి పట్టెడలోని మురళి నివాసంలో మీడియాకు వివరించారు. వైసిపి నేతలు, కార్పొరేటర్లు ముద్ర నారాయణ సోదరుడు, వదిన, ఎస్‌కె బాబు ఇంకా ఆ పార్టీ అనుచరులు రుణాలు చెల్లించలేదని పేర్కొన్నారు. బకాయి ఉన్న వారి జాబితాను మురళి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయండి

వడమాలపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి రఘురామయ్య కోరారు. మంగళవారం వడమాలపేటలో ఉపాధ్యాయ శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ప్రగతి సాధించాలన్నారు. ఎంఈవో కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసిన ఆయన బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి మెనును అనుసరించి భోజనం తయారు చేయించాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో పద్మావతి, ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి, విమల, వెంకమరాజులు పాల్గొన్నారు.

పేడ దిబ్బలకు స్థలాలు కేటాయించండి - సీపీఎం

కేవీబీపురం, అక్టోబరు 18 ప్రభాతవార్త:

కేవీబీ పురం కొండల ఆధవరం గ్రామంలో పేడదిబ్బలు వేసుకోవడానికి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా బీసీలు ప్రభుత్వ స్థలంలో తమకు పక్కా ఇళ్ళ స్థలాలు ఇచ్చిన భూమికి పక్కనే ఖాళీగా ఉన్న స్థలంలో పేడ దిబ్బలు, పశువుల కొరకు గడ్డివాములు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. కొందరు భూస్వాములు పేడ దిబ్బలను ఖాళీ చేయించి ఆక్రమించుకుంటు న్నారని విమర్శించారు. అనంతరం ప్రభుత్వ భూమిలో పేడ దిబ్బలు, గడ్డివాములు వేసుకోవడానికి అను మతిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొండల ఆధవరంబీసీకాలనీవాసులురమాదేవి, సుబ్బమ్మ, ధనలక్ష్మి, పద్మ, గిరిజ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కాలింగ్ రిజర్వాయర్ డ్యాం వద్ద ఆయుధ పూజ

కేవీబీ పురం, అక్టోబరు 18 ప్రభాతవార్త:

మండలంలోని కాలింగ్ రిజర్వాయర్ డ్యాం వద్ద ఆయుధ పూజ నిర్వహించారు. కల్లూరు పంచాయతీ వైసీపీ నాయకుడు డి.మాధవిరెడ్డి, మండల ఇరిగేషన్ శాఖ సంబంధిత కాలింగ్ ప్రాజెక్టు ఇంజనీర్ల ఆధ్వర్యంలో ఉదయం ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్, రాష్ట్ర హిస్టరీ అకాడమి డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వసంత లాల్‌బాబుయాదవ్, జడ్పీటీసీ మూర్తి, మునెమ్మ, సుబ్బయ్య, బీసీసెల్ మండల అధ్యక్షులు అగ్రహారం హరిబాబురెడ్డి, మండల ఎస్సీసెల్ నాయకులు అరుణ్‌కుమార్, మండల కమిటీ కార్యదర్శి పర్వతాల బాలసుబ్రహ్మణ్యం, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, హరిబాబు, దశరథరామిరెడ్డి, ఎంపీటీసీ మహాలక్ష్మి, పరశురాముడు, ఇరిగేషన్ ఇంజనీర్ విభాగం అధికారులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి సీనియర్ నేత మృతి

విజయపురం, అక్టోబరు 18 ప్రభాతవార్త :

మండలంలోని మాధవరంలో వైసిపి సీనియర్ నేత హరినాథ్‌రెడ్డి (76) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మాధవరం పంచాయతీ సర్పంచ్‌గా, వార్డు సభ్యులుగా సేవలందించారు. గ్రామంలో వైసిపిలో క్రియాశీలకంగా వ్యవహరించేవారు. ఆయన మృతి పట్ల పలువురు వైసిపి నేతలు పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

ప్రవీణ్ మృతికి భానుప్రకాష్ సంతాపం

విజయపురం, అక్టోబరు 18 ప్రభాతవార్త :



మండలంలోని క్షూరికాపురంలో అనారోగ్యంతో మృతి చెందిన ప్రవీణ్ మృత

సామాజిక సేవలతో 'చేగు ప్రశాంత్' జన్మదిన వేడుకలు

టీమ్ చేగు ఆధ్వర్యంలో 3 వేల మందికి అన్నదానాలు

చంద్రగిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త: రాయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, చేగు గ్రూపు సంస్థల అధినేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చేగు ప్రశాంత్ గుప్తా జన్మదినం సందర్భంగా మంగళవారం టీమ్ చేగు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. స్థానిక బైపాస్ వద్ద కాఫీ డే ఎదుట తమ అభిమాన నాయకుడు చేగు ప్రశాంత్ గుప్తా 41వ జన్మదినోత్సవాన్ని టీమ్ చేగు ఆధ్వర్యంలో 41 కిలోల భారీ కేక్‌ను కట్ చేయించారు. సామాజిక సేవ కార్యక్రమాలలో భాగంగా చేగు ప్రశాంత్ కుటుంబ సభ్యులతో కలసి తిరువణ్ణామలైలో (తమిళనాడు) సాధువులకు అన్నదానం, ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా కర్ణాటలో సింఫోణి వృద్ధాశ్రమంలోని 500 మంది వృద్ధులకు ఎలక్ట్రానిక్ సిటీ సర్పంచ్ ఎస్‌కె గౌరీష్ ఆధ్వర్యంలో అన్నదానం జరిపించారు. చంద్రగిరి శ్రీవారిమెట్టు వద్ద భక్తులకు, రామిరెడ్డిపల్లి పంచాయతీ, నాగయ్యగారిపల్లి వద్ద గల అరుణోదయా వృద్ధాశ్రమంలో సేదదీరుతున్న వయోవృద్ధులకు, సి.రామాపురం వద్ద గల ప్రత్యేక ప్రతిభావంతుల పునరావాస కేంద్రం అక్షయక్షేత్రంలో పిల్లలకు, కుప్పంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో, కుప్పం పిఈఎస్ ఆసుపత్రిలో, కుప్పం బస్టాండ్‌లో విరివిగా దాదాపు పేదలకు సయ్యద్, భాషా ఆధ్వర్యంలో అన్నదానం జరిపించారు. సూళ్ళూరు పేటలోని వృద్ధాశ్రమంలో కాళంగి ఫ్యామిలీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, అదేవిధంగా అక్కడి గోశాలకు గోవును దానం ఇచ్చారు. చైన్నెలోని అపోలో హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో అక్కడి ఓ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి హైదరాబాద్ నగర కార్యదర్శి బాలు హోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆశ్రమవాసులకు అన్నదానం జరిపించారు. ఒక్క రోజులో వేర్వేరు ప్రాంతాలలోని పేదలు దాదాపు 3 వేల మందికి పైగా అన్నదానం చేయడం చేగు ప్రశాంత్ గుప్తా బృందానికి మాత్రమే సాధ్యమని నిరూపించారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

వచ్చే వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టండి : మేయర్

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చే వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మేయర్ శిరీష వార్డు కార్యదర్శిలని ఆదేశించారు. మంగళవారం సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులతో నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్‌లో మేయర్ శిరీష సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ప్రతి రోజు నగర పాలక సంస్థ పరిధిలోని డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తిరుపతిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంచి స్పందన వస్తున్నదని వార్డు సచివాల సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకోవాలని తెలిపారు. గత ఆరు నెలల నుండి గడపగడప కార్యక్రమంను ఎమ్మెల్యే తిరుపతిలో నిర్వహిస్తున్నామని ప్రతి చోట మంచి స్పందన వస్తున్నదని, ఇదే స్ఫూర్తితో గడప గడప కార్యక్రమంను సరికొత్త ఉత్సాహాన్ని నింపాలని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో 97 శాతం మేర నెరవేస్తున్నందున ప్రజలలో సంతృప్తి స్థాయిలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రతి వార్డు సచివాలయంలో ప్రభుత్వం వారు 20 లక్షల రూపాయిల అభివృద్ధి పనులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామస్వామి, వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు తులసి యాదవ్, భరణి యాదవ్, సురేష్, దనశేఖర్, సుధాకర్, చింతా రమేష్, గీతా యాదవ్, హేమ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలు సృష్టించిన రైతుపై కేసు నమోదు

రెవెన్యూ, రిజిస్ట్రార్ కార్యాలయాలకే మస్కా

- ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్
- తహసిల్దారు కార్యాలయం నుండి దర్జాగా పట్టాదారు పుస్తకాలు పొందిన రైతు
- ఎస్సీకి ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన యాదమరి పోలీసులు

చిత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త: జిల్లా సచివాలయంకు కూతవేటు దూరంలో వున్న యాదమరి మండలం మాధవరం గ్రామ రెవెన్యూ లెక్కదాఖలాలో భూఅక్రమాల దందా భారీగా జరుగుతున్నాయి. యాదమరి మండలం బండివాండ్లపూరు గ్రామంకు చెందిన వెంకటాచలంనాయుడుకు నలుగురు కుమారులు. వెంకటాచలంనాయుడుకు మాధవరం రెవెన్యూ గ్రామ లెక్కదాఖలాలో 131/1, 131/2, 131/3 సర్వేనెంబర్లలో వున్న భూమిని తన నలుగురి కుమారులకు పంపిణీ చేయడంతో ఒక కుమారుడైన వాసుదేవనాయుడుకు ఈ సర్వేనెంబర్‌లో 1.90 ఎకరాల భూమి వాటాగా లభించింది. ప్రస్తుతం మాధవరం గ్రామం జిల్లా సచివాలయం, జిల్లా పోలీసు కార్యాలయం, జిల్లా రవాణాశాఖ కార్యాలయంకు ఆమడ దూరంలోనే వుండటంతో ఈ ప్రాంతంలో భూముల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈ క్రమంలో వాసుదేవనాయుడు ఫోర్జంరీ పత్రాలతో తన పేరిట వున్న 1.90 ఎకరాల భూమి స్థానంలో 2.40 ఎకరాల భూమి వున్నట్లు రికార్డులు సిద్ధం చేశాడు. వాసుదేవనాయుడు రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిని చేతుల్లో వేసుకొని ఫోర్జరీ డాక్యుమెంట్లతో అదనంగా భూమిని పొందినట్లు సమాచారం. అయితే అదే సర్వేనెంబర్‌లో వున్న తనకు భూమి వుండటంతో దానిని సొంతం చేసుకోవడానికి వెళ్ళిన సి.అంజనేయనాయుడు స్థలంలోకి వెళ్ళి ఖంగుతిన్నాడు. ఈ సర్వే నెంబర్లలో అంజనేయనాయుడుకు ఎలాంటి భూమి లేదని వాసుదేవనాయుడు స్పష్టం చేయడంతో నోరు బాదుకొన్న అంజనేయనాయుడు ఎస్సీ రిశాంత్‌రెడ్డిని ఆశ్రయించారు. ఎస్సీ రిశాంత్‌రెడ్డి నిర్వహించే స్పందన కార్యక్రమంకు హాజరై తనకు జరిగి అన్యాయంను వివరించడంతో స్పందించిన ఎస్సీ రిశాంత్‌రెడ్డి యాదమరి పోలీసులకు దీనిపై విచారణ నిర్వహించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఎస్ఐ సుమన్ ఆంజనేయనాయుడు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ విచారణలో మాధవరం రెవెన్యూ గ్రామం లెక్కదాఖలులో జరిగిన అక్రమ భూదందాలు వెలుగు చూసే అవకాశం కన్పిస్తోంది.

తిరుపతిరూరల్లో... తుడా వర్క్‌లలో పురోగతి ఏది?

-అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లదే

-స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ -గుత్తేదారులు ఎవరో మాకు తెలియదు -అభివృద్ధి పనులు మాకు కేటాయిస్తే సకాలంలో పూర్తి చేస్తాం - గ్రామ సర్పంచ్‌లు

తిరుపతిరూరల్,అక్టోబర్16 ప్రభాతవార్త: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) నిధులతో తిరుపతిరూరల్ మండలంలో జరిగే అభివృద్ధి పనులలో ఎందుకు పురోగతి లేదో చెప్పాలని, ఆలస్యానిక గల కారణాలను విశదీకరించాలని స్పెషల్ ఆఫీసర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ప్రశ్నించారు. తుడా నిధులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల జాప్యంపై మంగళవారం ఎంపిడివో సమావేశ మందిరములో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లతో మేథోమధన సమావేశం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. తిరుపతిరూరల్ మండలంలో తుడా నిధులతో రీచ్వల్ షేడ్స్, గ్రామ వేదికలు, జగనన్న సమావేశ మందిరం, యోగధ్యాన మందిరాలు, బర్రెల గ్రౌండ్స్, మహిళ భవనాలు, ఫ్యామిలీ పార్కులు, ఆర్వో ప్లాంట్స్, ప్లే గ్రౌండ్స్, సి.సి. బి.టి రోడ్లు, లైబ్రరీ భవనాలు తదితర 364 అభివృద్ధి పనులకు అమోదం జరిగిందని తెలిపారు. అందులో కేవలం 126 అభివృద్ధి పనులు మాత్రమే పూర్తయినట్లు తెలిపారు. 72 పనులు ఇంకా జరుగుతున్నాయని, 166 అభివృద్ధి పనులకు పునాది పడలేదన్నారు. తిరుపతిరూరల్ మండలంలో అభివృద్ధి పనులకు తుడా నిధులను ఏప్రిల్ నెలలోనే బదిలీ చేయడం జరిగిందని, కానీ పనులలో జాప్యం ఎందుకు జరుగుతుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ చొరవ తీసుకుని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

-గుత్తేదారులు ఎవ్వరో మాకు తెలియదు

తిరుపతిరూరల్ మండలంలో తుడా నిధులతో అభివృద్ధి పనులు చేసే గుత్తేదారులు ఎవ్వరో తమకు తెలియదని, గుత్తేదారులకు తమకు సత్సంబంధాలు లేవని గ్రామ సర్పంచ్‌లు స్పెషల్ ఆఫీసర్‌కు మొర పెట్టుకున్నారు. మండలానికి కేటాయించిన తుడా అభివృద్ధి పనులను పంచాయతీల వారీగా ప్రజాప్రతినిధులకు కేటాయిస్తే సకాలంలో పూర్తి చేస్తామన్నారు. తుడా అభివృద్ధి పనులను నీటి పారదల శాఖకు బదలాయించడం వల్ల అభివృద్ధి పనులలో ఆలస్యం జరుగుతుందన్నారు. ఇప్పటికైన గుత్తేదారుల టెండర్లను రద్దు చేసి, తమకు కేటాయిస్తే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ డాక్టర్ వెంకటనారాయణ, ఇరిగేషన్ డిఇ శివారెడ్డి, ఇరిగేషన్ ఏఇ రవిశంర్, తుడా ఏఇ కృష్ణారెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ పాల్గొన్నారు.

పడి లేస్తున్న విద్యా కెరటం 'ద్రవిడ వర్సిటీ'

- పాతికేళ్ల ప్రస్థానంలో ఎన్టీఆర్ మానస పుత్రిక.. నేటి నుంచి రజతోత్సవాలు - మసకబారిన ప్రతిష్ట రూపు మాపే దిశగా అడుగులు.. పొరుగు రాష్ట్రాలు సహకారం అవసరం !!

కుప్పం, అక్టోబర్ 18 ప్రభాతవార్త : ద్రవిడ భాషల సంస్కృతి, భాషల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన దివంగత మాజీ సిఎం ఎన్టీఆర్ మానసపుత్రిక ద్రవిడ విశ్వవిద్యాలయం ఎన్నో ఆటుపోట్లు మధ్య పడి లేస్తున్న విద్యాకెరటంగా ముందుకు సాగుతోంది. 1997లో ప్రారంభమైన ద్రవిడ వర్సిటీ నేటితో పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని రజతోత్సవ వేడుకలకు సిద్ధమైంది. గతంలో వర్సిటీలో చోటు చేసుకున్న పరిణామాలతో వర్సిటీ ప్రతిష్ట దేశవ్యాప్తంగా మసక బారిన నేపథ్యంలో ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నతాధికారులు, వర్సిటీ అధికారులు ఆ మసకను రూపు మాపే దిశగా అడుగులు వేస్తున్నారు. వర్సిటీ అభివృద్ధికి దివంగత సిఎంలు ఎన్టీఆర్,డా॥ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ సిఎం చం ద్రబాబు నాయుడు, ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలు తమవ ంతు కృషి చేశారు. మరో పక్క వర్సిటీ భవిష్యత్తు మరింత మెరుగు పడాలంటే వర్సిటీలో భాగస్వాములైన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల సహకారం కూడా ఎంతో కీలకంగా మారింది. సుమారు 1036 ఎకరాల్లో పచ్చటి ప్రకృతి అందాల మధ్య ద్రవిడ వర్సిటీ ఏర్పాటైంది. వర్సిటీ ఏర్పాటుకు ఆ ప్రాంత రైతులు గతంలో భూములు ఇచ్చి సహకరించారు. నేడు వర్సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్న గ్రంథాలయం, ఆడిటోరియం, వివిధ అకడమిక్ భవనాలు ఏర్పాటయ్యాయి.

పాతికేళ్లలో 18మంది ఉపకులపతులు : ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటైన పాతికేళ్ల కాలంలో 18మంది ఉపకులపతులు ఇక్కడ విధులు నిర్వహించి తమదైన ముద్ర వేశారు. తొలి ఉపకులపతిగా ఆచార్య పివి అరుణాచలం, రిజిస్ట్రార్‌గా రామకృష్ణారెడ్డిలు పనిచేశారు. ప్రొఫెసర్ ఐవి సుబ్రమణ్యం సూచనలు, సలహాలతో వీరు వర్సిటీ తొలి అడుగులు మరింత ముందుకు సాగేలా పనిచేశారు. అనంతరం ఆచార్య రవ్వా శ్రీహరి, ప్రొఫెసర్ కెఎస్ చలం, ప్రొ.జయరాంరెడ్డి, ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఆచార్య రత్నం, ఆచార్య కడప రమణయ్య, ప్రొ.ప్రభాకర్‌రావు, ప్రొ.ఎంజి గోపాల్, డా॥ ఎస్. చెల్లప్ప, ఆచార్య కంకణాల రత్నయ్య, విజయ్ ప్రకాష్, ఆచార్య ఈడిగ సత్యనారాయణ, ఆర్. సుదర్శన్‌రావు, డా॥ ఎడ్ల సుధాకర్, ఆచార్య లోకనాథరెడ్డి ఇదివరకు విసిలుగా పనిచేశారు. ప్రస్తుతం ఆచార్య తుమ్మల రామకృష్ణ ఉపకులపతిగా తనదైన శైలిలో ముందుకుసాగుతున్నారు.

గతం చేదు అనుభవం : ద్రవిడ వర్సిటీ పరిధిలో గతంలో దూరవిద్యా విధానం, పిహెచ్‌డి ప్రవేశాల్లో జరిగిన అవకవతకలు వర్సిటీ ప్రతిష్టను దిగజార్చాయనడంలో సందేహం లేదు. ఈ సమయంలో వర్సిటీకి చాలా చెడ్డపేరు వచ్చింది. ఓ దశలో ద్రవిడ వర్సిటీ సర్టిఫికెట్లంటే ఇతర రాష్ట్రాల్లో చిన్నచూపు చేసేవారు. నేడు ఆ పరిస్థితులు కొంత కనుమరుగయ్యాయి.1999-2021 మధ్య వర్సిటీలో 3309 మంది పిజి కోర్సులు, 2477మంది యుజి కోర్సులు చదివారు.అలాగే ఇప్పటివరకు వర్సిటీ 291 మందికి పిహెచ్‌డి, 83మందికి ఎం.ఫిల్ పట్టాలు ప్రదానం చేసింది. కాగా ద్రవిడ వర్సిటీకి సంబంధించి కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్‌తోనే వర్సిటీ ముందుకు సాగుతోంది. పొరుగు రాష్ట్రాలనుంచి వర్సిటీకి అంతంతమాత్రమే ఆర్థికసహకారం అందుతోంది. పలురాష్ట్రాలు గత కొన్నేళ్లుగా నిధులు కేటాయించడం లేదని తెలిసింది. మరో పక్క ప్రస్తుతం వర్సిటీ ఆర్థిక పరిస్థితి దయనీయంగానే ఉంది. ఇక్కడ పనిచేస్తున్న సుమారు 270మంది ఒప్పంద కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే వర్సిటీకి ఆదాయమార్గమైన దూరవిద్యా విధానం కోర్సులు మరలా పొరబాట్లకు తావివ్వక ప్రారంభిస్తే కొంత ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. మరో పక్క స్థానికంగా చదువుకుంటున్న విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులను వర్సిటీలో ప్రవేశపెట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఏది ఏమైనా ద్రవిడ వర్సిటీ రజతోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు ఎలాంటి సలహాలు, సూచనలను వర్సిటీకి అందజేస్తారో వేచి చూడాల్సి ఉంది.

దీపావళికి టపాకాయల దుకాణాలు సిద్ధం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : దీపావళి అంటే కులమతాలకు సంబంధం లేకుండా జరుపుకొనే పండుగ. ఈ పండగ సందర్భంగా టపాకాయలు పేల్చడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఏదో ప్రమాదం జరిగిన తరువాత స్పందించడం కన్నా ముందు జాగ్రత్త చర్యలను పోలీసులు టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసిన ప్రాంతంలో ముందు జాగ్రత్త చర్యలను తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఐదేళ్ళుగా టపాకాయల దుకాణాలను శ్రీకాళహస్తిలోని ఆర్టీసి బస్టాండు సమీపంలో ఉన్న ఏరియా ఆస్పత్రి మార్గంలో ఉన్న బాలుర కళాశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. లైసెన్సులు ఉన్న టపా కాయల వ్యాపారులును మాత్రమే పోలీసులు అనుమతించారు. మొత్తం 13 దుకాణాలను ఏర్పాటు చేస్తారు.ఈ ఏడాది ఎన్ని షాపులు ఏర్పాటు చేస్తారో ఇప్పటి వరకు ఖరారు కాలేదు. దీంతో దుకాణదారులు ఏర్పాట్లు చేపట్టారు. అయితే వరుణదేవుడు కరుణిస్తేనే నేటి నుంచే దుకాణాల వద్ద వ్యాపారాలు సాగుతాయి. దుకాణాల సముదాయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు టపాకాయలు నిర్ణీత సమయంలోనే కాల్చాలని ప్రభుత్వం ఆదేశించిన నేపద్యంలో ఏంతమాత్రం అమలవుతుందో వేచి చూడాల్సి ందే.

మాస్టర్ ప్లాన్ రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తాం

తిరుపతి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రోడ్లు అత్యవసరం

కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : తిరుపతి నగరంలో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని, నగరాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రోడ్లు అత్యవసరమని తిరుపతి మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌లు పేర్కొన్నారు. మంగళ వారం తిరుపతి నగరంలోని మాస్టర్ ప్లాన్ రోడ్లను కమిషనర్, డిప్యూటీ మేయర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగరంలో అవసరమైన 13 మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా కౌన్సిల్ సమావేశంలో ఒక కమిటీని ఏర్పర్చడం జరిగిందని రెండు రోజుల క్రితం కొర్లగుంట, అంకురా హాస్పిటల్, హీరోహోండా షోరూం మాస్టర్ ప్లాన్ రోడ్లను పరిశీలించడం జరిగిందని, మంగళవారం చింతలచేను, గొల్లవాని గుంట, పూలవానిగుంట మాస్టర్ ప్లాన్ రోడ్లను కమిటీతో పరిశీలించారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేయడంపై కౌన్సిల్ దృష్టి సారించింద న్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు అమలు అవుతున్న ప్రాంతాల్లోని స్థలాలు ఇచ్చిన వారికి త్వరగా టిడిఆర్ బాండ్లను అందించేందుకు అదే విధంగా అక్కడ ఎమైన లీగల్ సమస్యలు వుంటే పరిశీలించి త్వరగా పరిష్కరమయ్యేలా చేసే బాధ్యతను కూడా కమిటీ చేపట్టిందన్నారు. అనుకున్న సమయంలోనే మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసి తిరుపతి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటి మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్లు రామస్వామి, వెంకటేశ్వర్లు, నరసింహాచారి, రుద్రరాజు శ్రీదేవి, అదనపు కమిషనర్ సునీత, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రమ్యం, షణ్ముగం, సర్వేయర్లు దేవానంద్, మురళీకృష్ణ, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

రగులుతున్న చిందేపల్లి రోడ్డు వివాదం.. పరిశీలించిన అధికారులు

శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలంలోని ఇసిఎల్ కంపెనీ నిర్వాహకుల అక్రమ కట్టడాలకు సంబంధించి ఏర్పేడు మండలంలోని చిందేపల్లి గ్రామానికి వెళ్లు మార్గంను మూసివేయటం వివాదం రగులుతుంది. మంగళ వారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి,ఎస్పి పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి వివాదాన్ని పరిశీలించారు. వివరాలిలా ఉన్నాయి.ఈ సందర్భంగాగ్రామస్తులు డిపిఓతో మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా చిందేపల్లి గ్రామా నికి ఈ దారిని ఉపయోగించుకుంటున్నట్లు ఆధారాలు ఉన్నాయని వివరించారు. ఇక్కడ ప్రభుత్వం రహదారిని ఏర్పాటు చేసారు.2004 వరకు ఈ దారినే నడిచే వారమన్నారు. మరమ్మత్తులు కూడా ప్రభుత్వమే నిర్వహించింది.పాతికేళ్ళలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు రూ.4 కోట్లతో తారు రోడ్డు వేయించారని ఇవన్ని రికార్డులన్నారు.అయితే ఇక్కడ ఓ రాజకీయ నాయకుడు లాంకో పేరుతో కర్మాగారాన్ని ఏర్పాటు చేసారు. ఇటీవల ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ పేరుతో ప్రస్తుతం నడుస్తున్న యాజమాన్యానికి విక్రయించినట్లు వివరించారు.ఈ సంస్థ యాజమాన్యం చిందేపల్లి రోడ్డుకు ఇరు వైపుల అక్రమ నిర్మాణాలను చేపట్టారు. గ్రామాలకు నిర్వహిస్తున్న రోడ్డుకు సంబంధించి అక్రమ కట్టడాలతో ఇబ్బంది కల్గిస్తుంటే ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అంతేకాక ఈ దారి గుండా 14గ్రామాలతోపాటు జగనన్న కాలనీ నిర్మిస్తున్నారు. ఇక్కడ 12వేల ఇళ్ళు నిర్మిస్తున్నారని వివరించారు.ఇసిఎల్ సమీపంలో కేంద్ర ప్రభుత్వం రైల్వేస్టేషన్ ఏర్పాటు చేసారన్నారు.ఈ కార్యక్రమంలో చిందేపల్లి సర్పంచ్ చెన్నూరు పెంచలయ్య, ఏర్పేడు మండల ఇఓ పిఆర్‌డి బాలసుబ్రమణ్యం రెడ్డి, పంచాయతీ అధికారులు గురవయ్య, ధనలక్ష్మీ, మేర్లపాక సచివాలయ సర్పంచ్ వినోద్,చిందేపల్లి గ్రామ పెద్దలు మహానందరెడ్డి,కొల్లం రంగయ్య, మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, మునికుమార్, చెంచు ముని, మధు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పసికందును చెరువులో పారేసిన తండ్రి... కాపాడిన స్థానికులు

పుంగనూరు, అక్టోబరు 18 ప్రభాతవార్త : భార్యతో గొడవపడి ఒక తండ్రి పసికందును చెరువులో పారేయగా,స్థానికులు ఆ బిడ్డను కాపాడిన సంఘటన పుంగనూరు పట్టణంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కోనేటిపాలెంలో అయ్యప్ప, ఆదెమ్మ దంపతులు నివసిస్తున్నారు. వీరికి ఒకటిన్నర ఏడాది ఆడబిడ్డ అర్షిత ఉంది. వ్యసనాలకు లోనైన అయ్యప్ప మంగళవారం ఉదయం ఇంటికివచ్చి భార్యతో గొడవపడి బలవంతంగా ఆమె వద్దనున్న చిన్నారి అర్షితను తన వెంట తీసుకువెళ్లి పుంగమ్మ చెరువులో పడేశాడు. ఈ గొడవనంతా గమనిస్తున్న స్థానికులు వెంటనే చెరువులోకి దూకి బిడ్డను రక్షించి స్థానిక ప్రభుత్వవైద్యశాలకు తీసుకువెళ్లగా చికిత్సఅనంతరం అర్షిత ప్రాణాలతో బయటపడింది. ఈవిషయాన్ని తెలుసుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి అయ్యప్పపై కేసు నమోదు చేశారు. కాగా అర్షిత తల్లి సంరక్షణలో ఉండి ఆరోగ్యంగా ఉందని తెలిసింది.

26 నుంచి శివయ్య సన్నిధిలో కార్తిక మాసం పూజలు

శ్రీకాళహస్తి,నవంబర్ 2 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తిక మాసం సందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 26 నుంచి కార్తిక మాసం ప్రారంభం కానున్నదృష్ట్యా పూజా సమయాల్లో మార్పులు చేసినట్లు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు. సాధారణ సమయాల కన్నా కార్తిక మాసం వేళల్లో మార్పులు చేసినట్లు తెలిపారు.ఈ నెల 26 నుంచి నవంబర్ 23 వరకు ప్రస్తుతం ప్రకటించిన పూజా సమయాలు పని చేస్తుందని వివరించారు. ఉదయం 4గంటలకు ఆలయాన్ని తెరుస్తారని మంగళవాయిద్యాలు 4.15కి తిరుమంజనం, 4.30గంటలకు గోపూజ, 4.45గంటలకు సుప్రభాతం 5గంటలకు మొదటి కాలాభిషేకం, తరువాత సర్వదర్శనం, 7గంటలకు రెండవ కాలాభిషేకం, 10గంటలకు 3వ కాలాభిషేకం, సాయంత్రం నాలుగుగంటలకు ప్రదోష కాలాభిషేకం,(శుక్ర,శని,ఆది,సోమవారాల్లో) రాత్రి 9గంటలకు పవళింపు సేవ, 9.30 గంటలకు పవళింపుసేవ ముగింపు (శుక్ర,శని,ఆది,సోమవారాల్లో) జరుగుతుందన్నారు. రాహుకేతు పూజలు ఉదయం 6గంటల నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఈ ఏడాది కేదారి గౌరి వ్రతాన్ని అమావాస్య సందర్భంగా ఆలయంలో సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని నిర్వహించలేమంటూ దేవస్థానం ప్రకటించారు.అయితే కేదార గౌరీ వ్రతాన్ని మహిళలు సోమవారం సాయంత్రం ఇంటిలోనే నిర్వహించుకోవచ్చునని వివరించారు.

పెళ్ళి ఇష్టం లేక యువతి ఆత్మహత్య

గంగవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త : పెళ్ళి చేసుకోవడం ఇష్టం లేక ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు మండలంలోని గంగవరం పంచాయతీ చిన్నూరు గ్రామానికి చెందిన బాబు, ఆదిలక్ష్మ ముంలకు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు సంతానం.పెద్ద కుమార్తె రుషిత(20) అనే యువతి మండలంలోని శ్రీవిద్య కళాశాల నందు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది.ఈ నేపథ్యంలో రుషిత ఫైనల్ ఇయర్ నందు ఓ సబ్జెక్‌లో ఫెయిల్ అయినది.దీంతో తల్లిదండ్రులు ఇక చదువు అవసరం లేదని రుషితకు పెళ్ళి చేయాలని నిర్ణయించు కున్నారు. అయితే రుషిత మాత్రం తనకు పెళ్ళి వద్దని చదువుకోని ఉద్యోగం చేస్తానని చెప్పడంతో అందుకు తల్లిదండ్రులు ఇక చదివించే స్థోమత తమకు లేదని ఇప్పటికే కుటుంబ పోషణ భారంగా మారిందని నువ్వు పెళ్ళి చేసుకోవల్సిందేనని కుమార్తె రుషితకు ఖచ్చితంగా చెప్పారు. కుమార్తెకు పెళ్ళి చేయడానికి సంబంధాల